నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 01 జనవరి 2024 | www.navatelangana.com

పామాయిల్, జామాయిల్ తోట దగ్ధం

నవ తెలంగాణ-మద్దూరు



గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో సుమారు 30 ఎకరాల పామాయిల్, జామాయిల్ తోట దగ్ధమైన సంఘటన మద్దూరు మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మద్దూరు-ముస్త్యాల గ్రామాల మధ్య ఇండియన్ గ్యాస్ సమీపంలో గల మహమ్మద్ ముస్తాక్ అజహార్‌కు చెందిన ఐదు ఎకరాల పామాయిల్ తోట, హైదరాబాదులోని ఓ వ్యక్తికి చెందిన సుమారు 25 ఎకరాల జామ్ ఆయిల్ తోటకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో మంటలు నాలుగు మూలల వ్యాపించాయి. అటుగా వెళ్తున్న ఏఎస్ఐ జగదీష్ వెంటనే స్పందించి కానిస్టేబుల్‌తో మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ మంటలు ఆగకపోవడంతో పోలీసులు హుస్నాబాద్‌లోని అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. ఫైర్ ఇంజన్ మద్దూర్‌కు చేరుకొని తోటలకు అంటుకున్న మంటలను ఆర్పింది. తోటలకు నిప్పు అంటుకోవడంతో లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవ తెలంగాణ హవేలీ ఘనపూర్



2024 నూతన సంవత్సరం మెదక్ ప్రాంత ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని కూచన్ పల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో ఆయన మాట్లాడుతూ 2024 ఏడాది ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ అయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అభిలషించారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలన్నారు. ఎల్లవేళలా మంచి జరగాలనే ఆకాంక్ష ఎమ్మెల్సీ వెలిబుచ్చారు. విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని, వాటిని చేరుకునేలా ఒక ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. నిర్ణయించుకున్న లక్ష్యాలను వచ్చే ఏడాది నాటికి చేరుకునేలా శ్రమించాలన్నారు. 2023వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2024లోకి అడుగుపెడుతున్న వేళ అందరికీ శుభం కలగాలని కోరారు. మరోసారి ప్రజలకు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్న ఎంపీ

రోడ్డు ప్రమాదంలో 9 నెలల బాబు మృతి

నవతెలంగాణ జోగిపేట



రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్. హైదరాబాద్ నుంచి నాందేడ్ వైపు కారులో ఓ కుటుంబం వెళ్తోంది. అందోల్ మండలం డాకుర్ గ్రామం వద్ద ముందు భాగం కారు టైరు అకస్మాత్తుగా పగిలిపోవడంతో ప్రధాన రహదారి గుండా సర్వీసు రోడ్డు దాటుతూ పొలాల్లోకి ఫల్టీ కొట్టింది కారు. ఈ సంఘటనలో 9 నెలల బాబు మృతి చెందాడు. అందులో ప్రయాణిస్తున్న మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని 108 వాహనంలో సంగారెడ్డిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో అటుగా వెళ్తున్న జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్ అక్కడి దృశ్యాలను చూసి వెంటనే కారు ఆపారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను వెంటనే 108 వాహనంలో తరలించి ఎంపీ బీబీపాటిల్ మానవత్వం చాటుకున్నారు. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవ తెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని చలిమెడ గ్రామానికి చెందిన తుమ్మల రాకేష్ మరణించిన విషయం తెలుసుకొని అతని తల్లిదండ్రులను జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ పరామర్శించారు. ఆ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. బీజేపీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ గ్రామ సర్పంచ్ నర్సింహారెడ్డి జి పి స్వామి, సంగెపు నారాయణ, ఉపసర్పంచ్ రమేష్, బొమ్మెన శ్రీనివాస్, సందీప్, మహేష్, ప్రశాంత్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

భర్త చనిపోయాడన్న మనస్థాపంతో భార్య ఆత్మహత్య

తెలంగాణ జహీరాబాద్



భర్త మృతిని తట్టుకోలేక భార్య ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కాసింపూర్ గ్రామంలో ఆదివారం జరిగింది. కుటుంబీకులు, పోలీసుల కథనం ప్రకారం... జహీరాబాద్ మండలం కాసింపూర్ గ్రామానికి చెందిన తమ్మలి మహాదేవి(30) భర్త శేఖర్ మూడు నెలల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. భర్త మరణంతో జీవితం మీద విరక్తి చెందిన మహాదేవి తాను బతికుండి లాభమేమని పిల్లల ముందు పదేపదే చెబుతుండేది. ఆదివారం కాలకృత్యాలు తీర్చుకుంటానని బయటికి వెళ్లి తిరిగి రాలేదు. ఎంతకూ ఆమె రాకపోవడంతో అనుమానం వచ్చి ఆమె కుమారులు వీరేశం, హరీష్ వెంటనే పొలం వద్దకు వెళ్లి చూశారు. ఆమె అక్కడా కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహాదేవి పట్టణంలోని జహిరొద్దీన్ బావిలో శవమై కనిపించింది. కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన కుటుంబీకులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జాతరలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ముత్తంగిలో ఘనంగా మల్లన్న స్వామి జాతర

నవ తెలంగాణ - పటాన్ చెరు



గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం ముత్తంగిలో నిర్వహిస్తున్న భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహెూత్సవంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేవాలయాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని తెలిపారు. వేములవాడ, కొండగట్టు, యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాలను ప్రముఖ పుణ్యక్షేత్రాలుగా తీర్చిదిద్దారని తెలిపారు. ధూపదీప నైవేద్యం కార్యక్రమం ద్వారా గ్రామీణ దేవాలయాలకు నిధులు కేటాయించడంతో పాటు నూతన దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించారని తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోనూ నూతన దేవాలయాల నిర్మాణాలతో పాటు పురాతన దేవాలయాలను సొంత నిధులతో జీర్ణోద్ధరణ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉపేందర్, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, నాయకులు వెంకట్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, నాయకులు పాల్గొన్నారు.

ఎల్లంకి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నల్లగండ్ల అశోక్ కుమార్‌కు డాక్టరేట్

నవ తెలంగాణ నర్సాపూర్



నర్సాపూర్ పట్టణంలోని ఎల్లంకి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నల్లగండ్ల అశోక్ కుమార్‌కు ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అవార్డు లభించింది. అవార్డును శనివారం తమిళనాడులోని హుసూరులో జరిగిన అవార్డుల ప్రదానోత్సవం లో అశోక్ కుమార్ డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. అశోక్ కుమార్ విద్యార్థి దశ నుంచి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. మారుమూల ప్రాంతమైన నర్సాపూర్ లో డిగ్రీ కళాశాల నెలకొల్పి ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడం కోసం కృషి చేశారు. సమాజ సేవ కోసం లైన్స్ క్లబ్ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని ప్రజలకు లైన్స్ క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అశోక్ కుమార్ చేపట్టిన సేవా కార్యక్రమాలను గుర్తించి ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్ అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ తాను చేపట్టిన సేవా కార్యక్రమాలను గుర్తించి ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ యూనివర్సిటీ ద్వారా తనకు డాక్టరేట్ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. మునుముందు మరెన్నో సేవ కార్యక్రమాలు చేపడతారని తెలిపారు.

దేశంలో ధరలు పెంచి..

పేదల నడ్డి విరుస్తున్న కేంద్రం

- దేశాన్ని పాలించే హక్కు లేదు
- ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలను కల్పిస్తమన్న మోడీ ప్రభుత్వ హామీ ఏమైంది?
- పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలకు చెప్పేదేమీ లేకే మత రాజకీయాలు
- ఎంపీ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు
- సంగారెడ్డిలో సీపీఎం జిల్లా విస్తృత సమావేశం



నవతెలంగాణ-సంగారెడ్డి

'ధరలు పెంచి పేదల నడ్డి విరిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి దేశాన్ని పాలించే హక్కు లేదు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు యువతకు కల్పిస్తానన్న మోడీ ప్రభుత్వం హామీ ఏమైంది. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలకు చెప్పేదేమీ లేకే మత రాజకీయాలు చేస్తున్న బీజేపీని ఎంపీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలి' అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. ఆదివారం సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో సీపీఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ పేదలపై అనేక భారాలు మోపుతూ పన్నులు విధిస్తున్న మోడీ ప్రభుత్వం పెద్దలకు, కార్పొరేట్ శక్తులకు మాత్రం రాయితీలు ఇస్తూ పరిపాలన సాగిస్తోందని విమర్శించారు. దేశంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి ఏమీ లేకపోవడంతో మరోసారి అధికారం కోసం మత విభజన పేరుతో 2024 సార్వత్రిక ఎన్నికలలో గెలవడానికి బీజేపీ ప్రజల ముందుకు వస్తుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రజలు బీజేపీని చిత్తుగా ఓడించాలన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో అనేక మత కలహాలు, కుల కొట్లాటలు ప్రాంతీయ విభేదాలతో ప్రజలను పాలిస్తున్నారని విమర్శించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేక పోయిందన్నారు.

నిరుద్యోగ సమస్య, పెరిగిన ధరలను తగ్గించడం, నల్లధనం వెలికి తీయడంలో వైఫల్యం చెందిందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఎన్నో మతాలు, విభిన్న ఆచారాలు, సంప్రదాయాలలో ఏకత్వం నెలకొన్న దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఇతర మతాల ఆచార వ్యవహారాలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించడం తగదన్నారు. అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. న్యాయవ్యవస్థలో, ఎన్నికల కమిషన్‌లోకి రాజకీయాలు చొరబడే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. కార్మికచట్టాలను, రైతుచట్టాలన మారుస్తున్న బీజేపీకి పాలించే హక్కు లేదన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ప్రజల వద్ద దరఖాస్తులు తీసుకోవడం మంచి పరిణామమని, ప్రజల్లో ఉన్న అనేక సందేహాలకు అధికారులు నివృత్తి చేయాలని అన్నారు. సరిపడా దరఖాస్తులు ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. రేషన్ కార్డులు, కౌలు రైతులు సమస్య, రైతు భరోసా, 200 యూనిట్ల ఉచిత కరెంటు తదితర గ్యారెంటీల్లో మరింత స్పష్టత రావాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం మల్లేశం, రాజయ్య, మానిక్, సాయిలు, రామచందర్, నాయకులు నర్సింహులు, యాదవరెడ్డి, ప్రవీణ్ , మహిపాల్, యాదగిరి, విద్యా సాగర్, అశోక్, నాగ భూషణం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన నవ తెలంగాణ

- మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి
- నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ- గజ్వేల్



నిత్యం ప్రజల పక్షాన నిలిచే నవతెలంగాణ దినపత్రికను ప్రజలు ఇప్పటికీ దీవిస్తారని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. ఆదివారం 2024 నవ తెలంగాణ న్యూ ఇయర్ క్యాలెండర్ వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ప్రజాశక్తి ప్రజల పక్షాన పోరాటం చేసి ప్రజా సమస్యల పరిష్కారం వరకు పోరాటం చేసిందని, గత కొన్ని సంవత్సరాలుగా నవ తెలంగాణ దినపత్రిక సైతం అదే పంతలో కొనసాగుతూ ముందుకు వెళ్తోందని అన్నారు. స్థానిక పాత్రికేయులు సైతం ప్రజలతో మమేకమైన ముందు వెళ్తున్నారన్నారు. ఏ సమస్య అయినా తక్షణ స్పందించి వెలుగులోకి తీసుకొస్తూ పరిష్కారం చేస్తున్నారన్నారు. పార్టీలకతీతంగా నవ తెలంగాణ అనేక విషయాలపై ముక్కు సూటిగా అందిస్తుందన్నారు. క్షేత్రస్థాయి పాలకుల నుండి రాష్ట్రస్థాయి పాలకులకు పరిపాలన పరంగా కాకుండా ప్రజలు కావాల్సిన సంక్షేమ ఫలాలు, పథకాలు విషయాల్లో విశ్లేషణలు అందిస్తుందన్నారు. గజ్వేల్ ప్రాంతంలో కాకుండా ఉమ్మడి మెదక్ జిల్లాలో నవ తెలంగాణ దినపత్రికకు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. గజ్వేల్ ప్రాంతంలో 1996 నుండి ప్రజాశక్తి దినపత్రిక పరిచయం చేసి ఆ తర్వాత వచ్చిన నవ తెలంగాణ సైతం అదే స్థాయిలో ఈ ప్రాంతంలో ప్రజల కోసం అనేక కథనాలు అందిస్తోందన్నారు. అనేక విషయాలు నిర్భయంగా రాసే పత్రికగా పేరు ఉందన్నారు. ప్రతిక్షణం ప్రజల పక్షముండి పోరాటం చేస్తుందని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు తలకొక్కల భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, గజ్వేల్ నవతెలంగాణ ప్రాంతీయ ఇన్చార్జి నాయిని యాదగిరి, ఏ డివిటీ ఇన్చార్జి చెరుకు నరసింహ రెడ్డి, నవతెలంగాణ పాత్రికేయులు చెక్కల రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- విద్యార్థులకు పెండింగ్ మెస్‌చార్జీలు విడుదల చేయాలి
- దేశంలో అందరికీ శాస్త్రీయ విద్యా విధానం అందించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డిలోని సమీకృత హాస్టల్లో ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం ఎస్ఎఫ్ఐ పతాకాన్ని జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎర్రోళ్ల మహేష్, నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ విద్యార్థి పోరాటాలకు దిక్సూచి ఎస్ఎఫ్ఐ 1970 డిసెంబర్ 30, 31వ తేదీలలో కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రం పట్టణంలో ఆవిర్భవించిందన్నారు. అధ్యయనం-పోరాటం నినాదాలతో దేశవ్యాప్త విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో గత 54 సంవత్సరాలుగా విద్యార్థులను, ప్రజలను చైతన్యపరుస్తూ భగత్‌సింగ్, సావిత్రీబాయి, అంబేద్కర్ లాంటి మహనీయుల స్ఫూర్తితో సమసమాజన స్థాపన కోసం కృషి చేస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే విద్య వ్యతిరేక విధానాలపై నిరంతరం సమరశీల పోరాటాల నిర్వహిస్తూ, ప్రాణ త్యాగాలకు కూడా వెనుకాడని ఏకైక విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. దేశంలో అత్యధిక సభ్యత్వం కలిగిన సంఘం ఎస్ఎఫ్ఐ అని కొనియాడారు. కొఠారి కమిషన్ ప్రకారం విద్యపై కేంద్ర ప్రభుత్వం 10% నిధులు, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 30 శాతం కేటాయించాలని పేర్కొన్న పాలక ప్రభుత్వాలు విద్యను విస్మరించడం దారుణమన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నా విద్యను కొనుక్కునే పరిస్థితిలోనే ఉండటం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం పేరుతో కార్పొరేట్ వారికి లాభం చేకూరేలా చేస్తూ పేద విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్ర చేస్తోందన్నారు. ఈ నూతన జాతీయ విద్యావిధాన రద్దు కోసం మేధావులు, విద్యార్థులను కలుపుకొని ఎస్ఎఫ్ఐ పోరాటాలు కొనసాగిస్తుందని తెలిపారు. మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరుబాట చేయాలన్నారు. అమ్మాయిలను పుట్టనిద్దాం -చదవనిద్దాం -ఎదగానిద్దాం కాపాడుకుందాం అనే నినాదాలను ముందుకు తీసుకపోవాలని సూచించారు. దేశానికి ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని తీసుకొచ్చే వరకు పోరాటాలు చేస్తూనే అందరికి విద్య-అందరికి ఉపాధి కల్పనకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

పత్తి తూకంలో భారీ మోసం

- రైతుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన తూనికలు, కొలతల శాఖ అధికారులు
- తిరుమల ట్రేడర్స్‌లో టన్నుకు 20 కిలోల వ్యత్యాసం ఉన్నట్లు నిర్ధారణ
- కేసు నమోదు.. తిరుమల ట్రేడర్స్‌ను సీజ్ చేసిన అధికారులు

నవ తెలంగాణ దౌల్తాబాద్







మండల పరిధిలోని హైమద్‌నగర్ గ్రామ శివారులో గల తిరుపతి ట్రేడర్స్ పత్తి మిల్లులో తూకంలో జరుగుతున్న అవకతవకలను పసిగట్టిన రైతులు శనివారం సాయంత్రం మిల్లు యజమానులతో వాగ్వాదానికి దిగారు. మిల్లు యజమానులు ఎంతకీ స్పందించకపోవడంతో ఆగ్రహించిన రైతులు మిల్లు గేటుకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. తూకంలో జరుగుతున్న అవకతవకలు గురించి రైతులు తూనికలు కొలతల శాఖ జిల్లా అధికారికి ఫిర్యాదు చేశారు. అధికారులు ఆదివారం మిల్లులో తనిఖీలు నిర్వహించారు. తూకంలో టన్నుకు ఇరవై కిలోల వ్యత్యాసం జరిగినట్లు గుర్తించిన అధికారులు కేసు నమోదు చేశారు. తూనికలు కొలతల శాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో పత్తి మిల్లును సీజ్ చేశారు. మిల్లు యజమానులు తూకంలో అవకతవకలు జరిగినట్లు అధికారులు నిర్ధారించడంతో తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

విజయ డెయిరీ పాల సేకరణ నిలిపివేయడంతో రైతుల ఆగ్రహం

నవ తెలంగాణ-మద్దూరు





రైతులు కల్తీ చేస్తున్నారని ఆరోపిస్తూ పాల సేకరణను నిలిపివేశారు. ఆగ్రహించిన పాడి రైతులు పాల కేంద్రంలో విజయ డెయిరీ అధికారులను ఆదివారం నిర్బంధించిన సంఘటన మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని లద్నూర్, పాల కేంద్రంలో 140 మంది రైతుల నుంచి పాలను సేకరిస్తున్నారు. ప్రతిరోజు 300 నుండి 400 లీటర్ల ఆవు పాలు విజయ డెయిరీ కేంద్రంలో పోస్తున్నారు. ఈ పాలను చేర్యాలలోని పాల శీతలీకరణ కేంద్రానికి తరలిస్తారు. ఈ క్రమంలో డిసెంబర్ 28 నుంచి 30వ తేదీ వరకు పాలలో ఉప్పు కలిపి కల్తీ చేస్తున్నారని నిర్వాహకులు ఆరోపించారు. మూడు రోజుల 1300 లీటర్ల పాలను నేలపాలు చేశారు. దీనికితోడు లద్నూర్ గ్రామంలోని పాల కేంద్రంలో శనివారం సాయంత్రం నిర్వాహకులు పాల సేకరణ నిలిపివేశారు. దీంతో కోపద్రికులైన పాడి రైతులు పాల కేంద్రాన్ని మూసివేసి ఆందోళనకు దిగారు. దీంతో ఆదివారం ఉదయం చేర్యాల పాల శీతలీకరణ మేనేజర్ మురళి, సూపర్వైజర్లు అంజిరెడ్డి, భాస్కర్లు, పాల కేంద్రానికి రావడంతో పాడి రైతులు వారిని పాల కేంద్రంలో దాదాపు మూడు గంటల పాటు నిర్బంధించారు. విజయ డెయిరీ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ గోపాల్ సింగ్ వచ్చే వరకు అధికారులను విడిచి పెట్టేది లేదని పాడి రైతులు ఆందోళనకు దిగారు. గ్రామ సర్పంచ్ జీడికంటి సుదర్శన్, ఎంపిటిసి గుజ్జుక సమ్మయ్యతో పటు గ్రామ పెద్దలు నిర్బంధంలో ఉన్న అధికారులు, పాడి రైతులతో చర్చలు జరిపారు. అయినప్పటికీ పాడి రైతులు ససేమిరా అనడంతో ప్రజాప్రతినిధులు డిడి గోపాల్ సింగ్‌తో ఫోన్లో మాట్లాడారు. ఈ నెల రెండున గ్రామానికి వచ్చి రైతులతో మాట్లాడతానని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

మల్లన్న భక్తుల మనోభావాలు దెబ్బతీసిన ప్రభుత్వం

- సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి

నవ తెలంగాణ కొమురవెల్లి



మల్లన్న భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మల్లన్న జాతరపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సమీక్షా సమావేశం ప్రైవేటు హెూటల్లో నిర్వహించడం సరికాదని సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ మండల కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. మల్లన్న జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని ఆలయం వద్ద కాకుండా దుద్దెడలో ఓ ప్రైవేటు హెూటల్‌లో ఏర్పాటు చేయడాన్ని సీపీఎం మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత మంత్రి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. జనగామ నియోజకవర్గంలో ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థిని ఏ ప్రొటోకాల్ ప్రకారం సమీక్ష సమావేశానికి ఆహ్వానించారని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు కాకుండా పార్టీకి చెందిన వ్యక్తులను రాష్ట్ర మంత్రితో సమానంగా ఎలా కూర్చోబెడతారన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బద్దీపడిగ కృష్ణ రెడ్డి, దాసరి ప్రశాంత్ , తేలు ఇస్తారి, మల్లేశం, సాయిలు తడూరి ప్రశాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

5 వేల పాత 5 రూపాయి నాణాలతో 2024 చిత్రం

నవ తెలంగాణ -గజ్వేల్



ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలుకుతూ 2024 సంవత్సరం చిత్రాన్ని పాత 5 రూపాయల నాణాలను 5 వేలకుపైగా ఉపయోగించి 5 అడుగుల భారీ పొడవుతో అత్య అద్భుత చిత్రాన్ని ఆవిష్కరించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్‌కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఆంగ్ల కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ తమ వృత్తిలో ఉన్నత శిఖరాలకు ఎదిగి అనుకున్న లక్ష్యం చేరుకోవాలన్నారు.

కేసీఆర్ నియోజకవర్గంలో నాణ్యతలేని బీటీరోడ్డు

- చూసీచూడనట్లు వదిలేసిన అధికారులు
- రెండు నెలలకే తేలిన కంకర
- పాదచారులకు ఇక్కట్లు

నవతెలంగాణ జగదేవపూర్



లక్షలు ఖర్చు పెట్టిన బీటీరోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించని సంఘటన మండలం పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గొల్లపల్లి గ్రామంలో పంచాయతీ రాజ్ నిధులతో సీసీరోడ్డు నిర్మించారు. వంద మీటర్ల పొడవు రోడ్డు నిర్మాణానికి రూ.ఐదు లక్షల చొప్పున ప్రత్యేక నిధులు ఖర్చు చేశారు. స్థానిక కాంట్రాక్టర్లు బీటీరోడ్డు నిర్మాణం చేపట్టారు. పంచాయతీరాజ్ అధికారులతో కుమ్మక్కై సీసీరోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. గ్రామ పంచాయతీ వద్ద గల బస్ స్టాప్ నుంచి మొండికుంట బాల్ రెడ్డి ఇంటి వరకు 500 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.15 లక్షలు ఖర్చు చేశారు. సైడ్‌డ్రైన్ రూ.5 లక్షలతో నిర్మించారు. సదరు కాంట్రాక్టర్లు వేసిన సీసీ రోడ్డు రెండు నెలలు గడవకముందే కంకర తేలి, బీటలువారింది. సదరు గుత్తేదార్లు సీసీ రోడ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో కొద్ది రోజులకే నాశనమైందని స్థానికులు వాపోతున్నారు. సీసీరోడ్డు నిర్మాణ సమయంలో సంబంధిత అధికారులు ఎలాంటి పర్యవేక్షణ చేయలేదని ఆరోపిస్తున్నారు. సీసీరోడ్డు వేసిన కొద్ది రోజులకే కంకర తేలి కనీసం దాని మీద నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఘనంగా ఉర్స్ ఉత్సవం

- ప్రత్యేక ప్రార్థనలు చేసిన మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్

నవతెలంగాణ కోహీర్





కోహీర్ పట్టణంలోని దర్గా ఉర్స్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం దర్గా ఉర్స్ ఉత్సవాల్లో మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నిర్వాహకులు కుస్తీ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు షౌకత్ అలీ, రామలింగారెడ్డి, హర్షద్ అలీ, శాకీర్ అలీ, జావీద్, నర్సింహారెడ్డి, మొసీన్, మాజిద్, శ్రీనివాస్‌రెడ్డి, అయూబ్ తదితరులు పాల్గొన్నారు

నూతన సంవత్సరం

నవ తెలంగాణ - సిద్దిపేట

వచ్చిందోయ్ వచ్చింది
నూతన ఆంగ్ల సంవత్సరం వచ్చింది

!!వచ్చిందోయ్!!
నిన్న నేడు రేపు అంటూ నడిచి
సంవత్సరం పూర్తి చేసింది
గడిచిన రోజులు అనుభవాలను
విజయాల కొరకు నడక నేర్పింది

!!వచ్చిందోయ్!!
మంచి చెడులను ముచ్చటించి
తరతమ భేదం వదిలి
రోజులు వారం మాసాలంటూ
సంవత్సరం పూర్తి చేసింది

!!వచ్చిందోయ్!!
క్షణక్షణం చైతన్యం నింపుతూ
రాబోయే కాలానికి వారవుతూ
కాలమానినై మనసు కదిలిస్తూ
విజ్ఞానం వైపు నడిపించేదే వత్సరం

!!వచ్చిందోయ్!!



- ఉంద్రాళ్ల రాజేశం,
సిద్దిపేట, 9966946084

2
నవతెలంగాణ
సంగారెడ్డి
సోమవారం | 01 జనవరి 2024 | www.navatelangana.com

నూతన వస్త్రాధారణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని మండల్ కృష్ణాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆప్పుడు బైరు రవీందర్ కూతుర్ల (వోణీ ఫంక్షన్)నూతన వస్త్రాధారణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యాదవరెడ్డి, మాలదొడ్డి తుకారం, సాయిలు, విటల్, పండరి ఈశ్వర్, బాల్రాజు, ఖయ్యూం, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ విద్యానికేతన్‌లో న్యూ ఇయర్ వేడుకలు



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో గల ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్‌లో 2024 నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపల్ సార శ్రీనివాస్, ఉపాధ్యాయ, విద్యార్థుల బృందం 2024కు స్వాగతం పలుకు తూ కేకులు కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసున్నారు. ఈ సందర్భంగా ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ మాట్లాడుతూ.. గతం నుంచి నేర్చుకుంటూ నూతనత్వాన్ని స్వాగతిస్తూ జగతికంతటికి సకల శుభాలను నూతన సంవత్సరం కల్పించాలని ఆకాంక్షించారు. ఆటపాటలు కేరింతలతో విద్యార్థులు నూతన సంవత్సరం వేడుకలు జరిపారు.

అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ 2024-నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ 2024 సంవత్సరం ప్రజలకు ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, సంపద, సమృద్ధి కలగాలని ఆకాంక్షించారు.

టీయూడబ్ల్యూజే, ఐజేయూ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ సిద్ధిఖ్



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షుడుగా సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ సిద్ధిఖ్‌ని నియమిస్తున్నట్టుగా టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు ఆర్. అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా సిద్ధిఖ్‌కు టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి ఫైసల్, జిల్లా అధ్యక్షుడు బండారి యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు శుభాకాంక్షలు తెలిపారు. సిద్ధిఖ్ మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకం ఉంచి.. ఈ బాధ్యత అప్పజెప్పిన రాష్ట్ర నాయకులకు, రాష్ట్ర కార్యదర్శి ఫైసల్, జిల్లా అధ్యక్షుడు బండారి యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు ఆర్. అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ అహ్మద్ కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతానన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని కృష్ణపూర్ గ్రామానికి చెందిన దాడే నాగయ్య కుమారుడు దాడే భారత్‌రాజ్, సుజాతల వివాహం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవ కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి.. వివాహ శుభాకాంక్షలు తెలి పారు. అనంతరం సిర్గాపూర్ మండలంలోని బొక్కస్‌గావ్ సర్పంచ్ విజయ్ కుమార్ సోదరుడి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ రాఘవరెడ్డి, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు అలి, ఖానాపూర్ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, బ్రహ్మం, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేటలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయ ంలో హైదరాబాద్‌కు చెందిన సీత సులోచన, ఇప్ప కృష్ణ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల కు అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. అంత కుము ందు ఆలయంలో అయ్యప్ప స్వామికి అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

శాంతియుతంగా నూతన సంవత్సర వేడుకలు జరపాలి



నవతెలంగాణ-జహీరాబాద్

నూతన సంవత్సర వేడుకలను శాంతియుత వాతావరణంలో జరపాలని డీఎస్ జాన్ వెస్లీ అన్నారు. మెథడిస్ట్ యూత్ ఫెలోషిప్ ఎంవైఎఫ్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ సల్వేషన్స్ యూత్ రిక్రేట్‌ను ఆదివారం ఘనంగా జరిపారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా డిఎస్ జాన్ వెస్లీ, కాంగ్రెస్ నాయకుడు అనంత నవీన్ కుమార్ హాజరై.. కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంవైఎఫ్ యూత్ ప్రెసిడెంట్ విక్కీ పాల్, మెంబర్స్ పాస్టరేట్ కమి టీ మెంబర్స్ యేసురత్నం, జోనా, జహీరాబాద్ మెథడిస్ట్ యూత్ పాల్గొన్నారు.

మండల వికలాంగుల నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-వట్‌పల్లి

అందోల్ డివిజన్ వికలాంగుల కమిటీ అధ్యక్షుడు సుభాష్ ఆధ్వర్యంలో వట్‌పల్లి మండల వికలాంగుల నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా సుభాష్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో వికలాంగుల సమస్యలను పరిష్కరించకుండా గాలికి వదిలేశారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫల మయ్యారని ఆరోపించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమైనా వికలాంగుల సమస్యలను పరిష్క రించాలన్నారు.వికలాంగులకు ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేపట్టి ఇవ్వాలన్నారు. రేషన్ కార్డు, వడ్డీ లేని రుణా లు అందించి వికలాంగుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

వికలాంగుల కమిటీ మండలాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా విజయ్ కుమార్, కార్యదర్శిగా నంసింహులు, ఉపాధ్యక్షులుగా ఖలీల్ మియా, కోశాధికారిగా ఖలీల్ మియాగా, ముఖ్య సలహాదారుగా ప్రవీణ్, సలహాదారుగా అబవ్, సహాయ కార్యదర్శులుగా కిషన్‌రావు, సభ్యులు జాంగిర్, హుస్సేన్, రియాజ్ తదితరులు ఎన్నికయ్యారు.

ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగలి.. లారీ డ్రైవర్ మృతి

నవతెలంగాణ-జహీరాబాద్

లారీ పైకి ఎక్కి తార్పాట్లు వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి లారీ డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటన జహీరాబాద్ పట్టణంలో ఆదివారం జరిగింది. ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. మహేష్(26) అనే లారీ డ్రైవర్ ఆదివారం జహీరాబాద్ పట్టణంలోని సిద్దేశ్వర మఠం వెనకాల ఉన్న నర్సరీ వద్ద చెట్లను నింపుకుని చౌటు ప్పల్ వెళ్లేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ నేపథ్యంలో తార్పాట్లు వేయడానికి లారీ పైకి ఎక్కాడు. ఈ క్రమంలో ప్రమాద వశాత్తు అతనికి విద్యుత్ వైర్లు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం..

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండలంలోని ఖాసీంపూర్ గ్రామానికి చెందిన ఇప్పేపల్లి నర్సింలు(40) ఆదివారం ఉదయం నుంచి కనిపించకుండా పోయాడు. అయితే నరసింహులుకు చెందిన చెప్పులు, బట్టలు గ్రామంలోని అసర్మియా బావివద్ద కనిపించాయి. దాంతో బావిలో పడి మృతి చెందినట్టు అనుమానించి ఫైర్ మరియు పోలీస్ సిబ్బంది బావిలో గాలింపు చర్యలను చేపడుతున్నారు. కాగా ఇప్పటికీ ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో.. ప్రస్తుతానికి మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు చిరాకుపల్లి పోలీసులు తెలిపారు.

రామ మందిరం ప్రతిష్ట అక్షింతల ఊరేగింపు

నవతెలంగాణ-ఝరాసంగం

అయోధ్య రామ మందిరం ప్రతిష్ట అక్షింతలను మండల ంలోని ఎల్గోయి గ్రామంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ఊరేగిం చారు. గ్రామంలోని భవాని మాత ఆలయం నుండి పురవీధులలో శ్రీరాముని, ఆంజనేయుని కీర్తనలతో భాజాభజంత్రీల మధ్య హనుమాన్ మందిర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి డాక్టర్ సిద్దేశ్వర స్వామి, ఎంపీటీసీ సంగీత-గుండప్ప, గ్రామస్తులు శ్రీనివాస్, నాగేష్ పాటిల్, నందకుమార్, ప్రభు, బస్వరాజ్,రవి,జనార్దన్, సంతోష్,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు



నవతెలంగాణ-జోగిపేట

వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను సంగారెడ్డిలోని ఆయన నివాసంలో ఆందోల్ మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఆది వారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిని శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ఆందోల్ మండల రిటైర్ ఉద్యోగుల సంఘం అధ్యక్షు లు ప్రేమ్ కుమార్, నాయకులు నవీన్, మనోహర్ ప్రసాద్, సత్యనారాయణ, దుర్గారావ్, వీరేశం, భూమయ్య, శేఖర్, నర్సింలు, రాధాకృష్ణ గౌడ్, సదాశివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని సన్మానించిన జోగిపేట యువకులు



నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను జోగిపేట పట్టణానికి చెందిన యువకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. సంగారెడ్డిలోని మంత్రి నివాసానికి వెళ్లి శాలువా పూలమాలతో సన్మానించి స్వీట్లు తినిపించారు. మంత్రిగా పదవీ బాధ్య తలు తీసుకున్న సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘ ఉపాధ్ యక్షుడు గొర్ల కాడి మల్లేశం, యూత్ ప్రెసిడెంట్ ఉస శివశం కర్, సభ్యులు కొట్లకాడి కాలేష్, కడల మల్లేశం, చిందం శ్రీశైలం, చిందం మల్లేశం, మాస గోని జోగినాథ్, కన్సంపల్లి శీను, కడల దాసు, దండు మల్లేశం, బురగోని హరీష్, శ్రీశైలం, శ్రీకాంత్, ఊస మహేష్, బిర్లా శివ చందర్, మాసగొని సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నవ దంపతులను ఆశీర్వదించిన మంత్రి



నవతెలంగాణ-జోగిపేట

టేక్మాల్ మండలం పాల్వంచ పీఏసీఎస్ డైరెక్టర్ పులి సత్యం సోదరుడు సుభాష్ కూతురు వివాహానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరయ్యారు. అందోల్ మండల పరిధిలోని సంగుపేట లక్ష్మీదేవి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన ఈ వివాహానికి హాజరై వధూవరులను మంత్రి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ బిక్షపతి, కాంగ్రెస్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు



నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో ఆదివారం జరిగిన పలు వివాహది శుభకార్యాల్లో టీఎస్ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై. నరోత్తం, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్‌లు పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వదించారు. న్యాల్కల్ మండలంలోని ముంగి చౌరస్తాలో గల కళ్యాణ మండపంలో న్యాల్కల్ మండల నవతెలంగాణ రిపోర్టర్ సిద్దు వరప్రసాద్ వివాహ మహోత్సవంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలో నాయకులు ఎం.జైపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, చంద్ర ప్ప పాటిల్, సిద్ధన్న పాటిల్, బసవరాజ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ బృందం శుభాకాంక్షలు..

ముంగి చౌరస్తాలోని కల్యాణ మండపంలో జరిగిన నవతెలంగాణ న్యాల్కల్ మండల రిపోర్టర్ సిద్దు వరప్రసాద్ వివాహ వేడుకలో నవతెలంగాణ బృందం పాల్గొని.. నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.నవతెలంగాణ మెదక్ రీజియన్ మేనేజర్ రేవంత్‌కుమార్, సీనియర్ పాత్రికే యులు సయ్యద్ మహబూబ్ అలీ, బాలరాజ్, చిరంజీవి, నర్సింలు,శంకర్ తదితరులు హాజరై వధూరులను ఆశీర్వదించారు.


మల్లన్న స్వామి జాతరలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని మాసన్‌పల్లి గ్రామ శివారులో గల దేవునికుచ్చ మల్లన్న స్వామి జాతర ఆదివారం ఘనంగా జరిగింది. ఈ జాతరలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. ప్రజలపై మల్లన్న దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని.. ప్రజలకు ఎమ్మెల్యే స్వయంగా అన్నాన్ని వడ్డించారు. అనంతరం గ్రామస్తులు, జాతర మహోత్సవ కమిటీ సభ్యు లు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు, జాతర మహోత్సవ కమిటీ సభ్యులకుఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మెన్ దుర్గారెడ్డి, యాదవ్ రెడ్డి, మల్గొడ్డి తుకారం, శ్రీకాంత్, అనిల్, హుస్సేన్, బలరాం, రమేష్, కృష్ణ, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సర్వేశ్వర ఆశ్రమంలో నిత్య అన్నదానం



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ నియోజకవర్గం పరిధిలోని వట్‌పల్లి మండలం దుద్యాల గ్రామంలోనీ శ్రీగిరి శేషాద్రినాథ్ సర్వేశ్వర ఆశ్రమంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నేటి(సోమవారం) నుంచి ప్రారంభిస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పోలిట్ బ్యూరో సభ్యులు బి.నారాయణ ముదిరాజ్ తెలిపారు. ఆదివారం ఆయన జోగిపేటలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి సర్వేశ్వర హంబిక శివయోగి ఆశీస్సులతో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. 2024నూతన సంవత్సరంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని తాను నిర్వహిస్తానన్నా రు. ఈ సదవకాశాన్ని తనకు కల్పించినందుకు సర్వేశ్వర స్వామీజీకి కృతజ్ఞతలు తెలిపారు. నేడు ప్రారంభం కానున్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముదిరాజ్ సంఘం ఉపాధ్య క్షులు సపాన్ దేవ్, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్య క్షులు టప్ప కుమార్, జిల్లా, అందోల్ నియోజ కవర్గం ముదిరాజ్ సంఘం నాయకులు హాజరు కానున్నట్టు చెప్పారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆశ్రమంలో అమ్మవారి అభిషేకం, యజ్ఞ హెూమ కార్యక్రమాలు నియనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

'లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ'కు అవార్డుల పంట



నవతెలంగాణ-సంగారెడ్డి

'లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ'కు అవార్డుల పంట పండింది. రీజియన్ చైర్మెన్ లయన్ ఆశా నిమ్మగడ్డ, ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ ఘట్టమనేని బాబురావు చేతుల మీదుగా బెస్ట్ ఆఫ్ క్యాలెండర్ ఈవెంట్ అవార్డ్సుకు మల్లేశం, బెస్ట్ స్కూల్ రిపోర్ట్ అవార్డు రామచంద్రం, మెంబర్షిప్ గ్రూప్ అవార్డు రామప్ప, నీడ్ బేస్డ్ ప్రోగ్రాం అవార్డు శ్రీనివాస్ గౌడ్, రీజియన్ ఉత్తమ అధ్యక్షులుగా లయన్ మంగళపర్తి వెంకటేశంలు అవార్డులు అందుకున్నారు. కాగా క్లబ్‌కు అవార్డులు రావడంతో మరింత భాద్యత పెరిగిందని డిస్ట్రిక్ట్ చైర్మెన్, జీఎంటీ చైర్మెన్ లయన్ పిల్లిగుండ్ల రాములు గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమములో డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్, వి.లక్ష్మి, వీడీజీలు నగేశ్ పంపాటి, అమర్నాత్ రావులతో పాటు.. జోన్ చైర్మెన్ లయన్ జి.వెంకన్న, సంగారెడ్డి సభ్యులు కార్యదర్శి మల్లేశం, కోశాధికారి రామప్ప, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ అనంతరావు కులకర్ణి, సభ్యులు హన్మంత్ గౌడ్, శ్రీదర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చెరకు రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి



నవతెలంగాణ-జహీరాబాద్

చెరకు ఫ్యాక్టరీలను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని సంబంధిత రైతులకు న్యాయం చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి.. మాట నిలబెట్టుకోవాలని ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గల నిజాం నవాబుకు చెందిన ఫ్యాక్టరీలను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని.. తిరిగి తెరిపిస్తాం అని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు హామీలు ఇచ్చారన్నారు. కాబట్టి వెంటనే ఆ దిశగా చర్యలు తీసుకుని చెరకు రైతులకు న్యాయం చేయాలన్నారు. అలాగే జహీరాబాద్‌లోని ట్రైడెంట్ చక్కర పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి వెంటనే తెరిపించాలన్నారు. రైతులకు, కార్మికుల పెండింగ్ ఉన్న బకాయిలు కుడా ఇప్పించాలని డిమాండ్ చేసారు. ఈ సమా వేశంలో జహీరాబాద్ మండలాధ్యక్షులు తట్టు నారయణ, ఝరాసంగం మండల అధ్యక్షులు వెంకటేశం, ఝరాసంగం వినీల నరేష్, కోహిర్ మండలాధ్యక్షులు నర్సింలు, మొగుడం పల్లి మండలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సుభాష్ రావు, పీఏసీఎస్ మచ్చేందర్, గౌస్, నాయకులు బండి మోహన్, శివప్పా తదితరులు పాల్గొన్నారు.

మోటార్ వెహికల్-2019 చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

- ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎండి.మహబూబ్ ఖాన్
- డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రహదారిపై ధర్నా

నవతెలంగాణ-సంగారెడ్డి

మోటార్ వెహికల్-2019 చట్టం వల్ల డ్రైవర్ల బతుకులు ఆగమవుతాయని.. వెంటనే ఆ చట్టాన్ని ఉప సంహరించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎండి. మహబూబ్ ఖాన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆల్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మల్కాపూర్‌లోని జాతీయ రహదారిపై ఆదివారం ధర్నా నిర్వ హించారు. అనంతరం మెహబూబ్‌ఖాన్ మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు తీర్పుపై గౌరవం లేదా అని ప్రశ్నించారు. మోటార్ వెహికల్-2019 చట్టం అమలు అయితే ఏ ఒక్కరు కూడా డ్రైవర్‌గా పనిచేసే అవకాశం ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. లేని యెడల అన్ని రకాల డ్రైవర్లను, ప్రజానీకాన్ని కూడగట్టి ఉద్య మాన్ని ప్రజా ఉద్యమంగా మారుస్తామన్నారు. రెండో తేదీ నుంచి అన్ని రకాల రవాణా సంస్థలు ఆందోళన ఉధృతం చేయడంతోపాటు.. అవసరమైతే సమ్మె నిర్వహించడానికి సిద్ధమవుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ డ్రైవర్స్ యూనియ న్నాయకులు మొయిద్దీన్, ముస్తఫా, ఈశ్వర్, హాజీ, నాగేష్, మహబూబ్, అషు, మహేష్, రుక్మొద్దీన్ నసీ ర్, మతిన్, రహమత్, మాణిక్ ప్రభు, బాబా, యాదగిరి, శంకర్ లారీ డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేక్స్ పంపిణీ



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి నియోజకవర్గంలోని సుమారు 200 చర్చిల కు పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద పీఎంకే కార్యాలయంలో ముందుగా పాస్టర్స్ క్రైస్తవ సోదరులు ప్రార్థన చేసి పట్నం మాణిక్యంను దీవించారు. ఈ సందర్భంగా ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో పట్నం మాణిక్యం యువసేన సభ్యులు మధు, నంద, ప్రదీప్ గౌడ్,శ్రీ వర్ధన్,భాషా, బాపన్, జాంగిర్, నాని పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా ప్రజలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, మీ అందరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ ఆనందకరమైన జీవితం గడపాలని అన్నారు. విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని, వాటిని చేరుకునేలా ఒక ప్రణాళికతో ముందుకు సాగాలని కోరారు. మీరు ఏర్పరుచుకున్న లక్ష్యాలను వచ్చే ఏడాది నాటికి చేరుకునేలా శ్రమించాలని కోరుకున్నారు. 2023 వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ,2024 లోకి అడుగుపెడుతున్న వేళ అందరికీ శుభం కలగాలని కోరుకుంటూ మరొక్కసారి అందరికీ 'హ్యాపీ న్యూ ఇయర్' అని తెలిపారు.

కొత్త సంవత్సరంలో ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలి



నవతెలంగాణ-గజ్వేల్

2024 కొత్త సంవత్సరంలో అడుగు పెడుతున్నామని, గజ్వేల్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. గత సంవత్సరం నుండి ఎన్నికల వాతావరణాన్ని తలపించి ఒడిదుడుకులు ఎదుర్కొని కొత్త సంవత్సరంలో అడుగుపెడుతున్నామన్నారు. ఈ సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. అందరికీ మంచి జరగాలన్నారు. ప్రజలు అంతా సుఖ సంతోషాలతో ఉంటే అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



జగదీశ్వర్‌కు సన్మానం

నవతెలంగాణ-సిద్దిపేట

ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన టీఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌కు అభినందనలు తెలిపి సన్మానించినట్లు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కోమండ్ల విక్రం రెడ్డి తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ రాష్ట్రం ఉద్యోగుల సమస్యలే కాకుండా జాతీయ స్థాయిలో ఉద్యోగులు ఎదుర్కొన్న సమస్యలను రాష్ట్ర ప్రతినిధులతో మాట్లాడి సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేసి, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరిలో సమ్మె చేసే విధంగా ఉద్యోగుల అందరిని ఒక తాటికి తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని కోరారు.

ఇచ్చామన్న మాట నెగ్గి.. తెచ్చామన్న మాట తలొగ్గి..





- కాంగ్రెస్ పార్టీకి కలిసొచ్చిన 2023
- ప్రశ్నార్థకంగా బీఆర్ఎస్ నాయకుల పరిస్థితి
- కరీంనగర్ జిల్లాకు ఆశలు రేకెత్తించిన ఏడాది

నవతెలంగాణ-బెజ్జంకి

రాజకీయ పార్టీల్లో 2023 ఏడాది ఓ కుదుపుకుదుపి నాయకుల తల రాతలను ఒక్కసారిగా మార్చేసింది. ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని మేమే తెచ్చామని సుమారు పదేండ్లు పరిపాలన సాగించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ ఏడాది నిరాశే మిగిల్చింది. తెలంగాణ రాష్ట్ర యువకుల బలిదానాలను నివారించాలనే గొప్ప సంకల్పంతో తెలంగాణ రాష్ట్రాన్ని మేమే ఇచ్చామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ వాస్తవికతకు ప్రజలు పట్టం కట్టి పరిపాలనాధికారం కట్టబెట్టారు. దీంతో రాష్ట్రాన్ని ఇచ్చామనే మాట నెగ్గి.. తెచ్చామనే మాట తలొగ్గిందని చెప్పకనే చెప్పొచ్చు. ఇన్నాళ్ల అధికారంలో ఉన్న మండల బీఆర్ఎస్ నేతల రాజకీయ భవిష్యత్తు ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారిందనే భావనలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. గత ఏడాదిలో ప్రజల జీవన శైలి యథావిధిగానే సాగిన నూతన ప్రభుత్వం,నూతన ఏడాదిలోనైనా ప్రజల జీవన శైలిలో మార్పుచెందుతుందని మండల ప్రజలు ఆశిస్తున్నారు.

ప్రజల ఆశలు రెకెత్తించిన 2023

మండల ప్రజల్లో ఆశలు రెకెత్తించిన ఏడాదిగా 2023 నిలి చిపోనుంది. అక్టోబర్ 11 2016న సిద్దిపేట జిల్లా పరిపాలన కేంద్రంగా ఏర్పాటైంది. బెజ్జంకి మండలాన్ని ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నేతలు సిద్దిపేట జిల్లాలో కలిపారనే విమర్శలు ప్రజల్లో నేటికి వినిపిస్తూనే ఉన్నాయి. విద్య, వైద్యం, ఉపాధి, రవాణా వంటి సౌకర్యాలు అందుబాటులోకి రాకపోవడంతో గత కొద్దేండ్లుగా మండల ప్రజలు అసౌకర్యానికి గురవుతూనే ఉన్నారు. గత టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తంకుమార్ రెడ్డి చేపట్టిన ప్రజా చైతన్య బస్సు యాత్ర మండల కేంద్రానికి చేరుకుని మండలాన్ని కరీంనగర్ జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలో అల్లునూర్ వద్ద కరీంనగర్ జిల్లాలో కలుపు తామని హామీనిచ్చారు. 23 నవంబర్ 2023న తిమ్మాపూర్ మండలం రేణికుంట టోల్ గేట్ వద్ద నిర్వహించిన మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ విజయభేరి ఎన్నికల ప్రచారంలో టీపీసీసీ అధ్యక్షుడి హెూదాలో రేవంత్‌రెడ్డి మండలాన్ని తిరిగి కరీంన గర్ కలుపుతామని హామీనిచ్చారు. ఈ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు హామినివ్వడం.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పరిపాలనాధికారం చేపట్టడం మండల ప్రజల్లో నూతన ఆశలు రెకెత్తించిన ఏడాదిగా నిలిచిపోనుంది.

కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్హేర్

సిర్గాపూర్ మండలంలోని బొక్కాస్‌గౌవ్ గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ సీనియర్ కార్యకర్త జ్ఞాన్ పటేల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయ పడ్డాడు. ఈ విషయం తెలుసు కున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆదివారం జ్ఞాన్ పటేల్ ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ రాఘవారెడ్డి,సర్పంచ్ రవి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట ఫ్రెండ్లీ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా పల్లె బాలకిషన్‌గౌడ్



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట కోమటి చెరువు ఫ్రెండ్లీ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా పల్లె బాలకిషన్‌గౌడ్‌ను అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బొమ్మల యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా కెమ్మసారం రాజేష్, ఉపాధ్యక్షులుగా పల్లె భాస్కర్ గౌడ్, గంధం కరుణాకర్ రెడ్డి, సహయ కార్యదర్శులుగా బొల్గం అంజయ్య గౌడ్, కోశాధికారిగా చుక్క చంద్రం, ప్రచార కార్యదర్శిగా కొలమద్ది విజయసాగర్, అడ్వైజర్ కమిటీ సభ్యులుగా మెర్గు యాదగిరి, మిద్దె రవి, పిండి అరవింద్, నాయిని జయపాల్ రెడ్డి, కెమ్మసారం దుర్గయ్య, కొండ రాజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

నూతనోత్సాహం వర్ధిల్లాలి చిత్రం ఆవిష్కరణ



నవతెలంగాణ-సిద్దిపేట

2024 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో నూతనోత్సాహం వర్ధిల్లాలి, ఇండియన్ యూనిటీ, చిత్రాలను అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం లాంచనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి కొత్త యాడాది శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రూబీనారుస్తుం, మొహ్మద్ సాధిక్, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, ఎండి రహీం, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నుంచి కృష్ణమాచారి సస్పెండ్

నవతెలంగాణ-సిద్దిపేట

భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా సిద్దిపేట జిల్లా కో కన్వీనర్‌గా కొనసాగుతున్న కృష్ణమాచారిని ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం అయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో ఇష్టారీతిన పోస్టులు పెడుతూ, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని భావించి అతన్ని పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ తీర్మానించామని తెలిపారు. పార్టీ నియమ నిబంధనలను ఉల్లంఘించి, క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడితే పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

ఎమ్మెల్యే పల్లాపై మంత్రి కొండా వ్యాఖ్యలు సరికాదు



నవతెలంగాణ-కొమురవెల్లి

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పై మల్లన్న జాతర సమీక్షలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు సరికాదని జెడ్పీటిసి సిద్ధప్ప, వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎక్కడూ లేని విధంగా మల్లన్న ఆలయ సమావేశ మందిరం ఉండగా ఓ ప్రైవేట్ హెూటల్లో కొమురవెల్లి మల్లన్న జాతరపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించడం భక్తుల మనోభావాలను దెబ్బతీసినట్టేనని అన్నారు. ఎన్నికల్లో ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సమావేశంలో ఎలా కూర్చుంటారని సమీక్ష సమావేశానికి వెళ్లిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆక్షేపించారని, అందుకు మంత్రి కొండా సురేఖ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డినే సమీక్షలో ఉంటే ఉండండి లేకపోతే వెళ్లిపొండి అని వ్యాఖ్యానించడం సరికాదన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులను సమీక్ష సమావేశంలో మంత్రి అవమానించినట్లు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే పల్లాపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులకు కనీస మర్యాద ఇవ్వకుండా వ్యవహరించడం పద్ధతికాదన్నారు. మల్లన్న ఆలయం వద్ద రానున్న రోజుల్లో భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అడ్డు కుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కిషన్, గోపాల్ రెడ్డి, ముత్యం నర్సింలు గౌడ్, మాజీ ఎంపీటీసీ మెరుగు కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్హేర్

కల్హేర్ మండలంలోని మార్డి గ్రామానికి చెందిన పంచాయతీరాజ్ సీనియర్ అసిస్టెంట్ అనిల్ రెడ్డి కుమారుడి వివాహం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వివాహ మహెూత్సవ కార్యక్రమానికి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ ముదిరాజ్, యాదవరెడ్డి మాజీ సర్పంచ్, సీడీసీ మాజీ చైర్మెన్ నరసింహారెడ్డి, జితేందర్ రెడ్డి, సంగారెడ్డి, నారగౌడ్, సంగమేష్ సెట్, మాజీ సర్పంచ్‌లు .రవీందర్ రెడ్డి .తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఆదర్శంగా అమీన్పూర్ మున్సిపాల్టీ

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.65 లక్షలతో ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్లు ప్రారంభం



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్పూర్ మున్సిపాల్టీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని నవ్య చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు రూ.65 లక్షల హెచ్ఎండిఏ నిధులతో ఏర్పాటు చేసిన 108 వీధి దీపాలను మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డితో కలిసి ఎమ్మెల్యే శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధు లు కేటాయించినట్లు తెలిపారు. ప్రధానంగా అంతర్గత రహదారుల నిర్మాణానికి ప్రథమ ప్రాధాన్యత తెలుస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద వధువుకు పుస్తె మట్టెల పంపిణీ



నవతెలంగాణ-రాయపోల్

నిరుపేద ప్రజలను ఆదుకుంటూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజాసేవే లక్ష్యంగా ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి పని చేస్తున్నారని రాయపోల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌చారి అన్నారు. ఆదివారం రాయపోల్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద వధువుకు పుస్తె మట్టెల అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండల కేంద్రానికి చెందిన కురుంబకాడి కిష్టవ్వ మనవరాలు మానస వివాహానికి ప్రజాహిత ఫౌండేషన్ అధ్యక్షులు మామిడి మోహన్ రెడ్డి సహకారంతో పుస్తె మట్టెలు అందజేసినట్లు తెలిపారు. నిరుపేదలకు సేవ చేయడం కోసం ప్రజాహిత ఫౌండేషన్ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజాహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజాహిత ఫౌండేషన్ సభ్యులు బాసం నరసింహారెడ్డి,ప్రశాంత్, షాదుల్, బ్రహ్మచారి,కరుణాకర్, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్దుర్తి ఆసుపత్రిలో కుక్కకాటు మందు కరువు



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండలంలోని సలాక్‌పూర్ గ్రామానికి చెందిన ఏడాకుల శ్రీనివాస్ కూతురును ఆదివారం ఉదయం వీధి కుక్క కరిచింది. వెంటనే ఆమెను మండలంలోని లద్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో కుక్క కాటుకు వేసే యాంటీ రేబిస్ వ్యాక్సిన్ లేదని వైద్య సిబ్బంది చెప్పారు. దాంతో శ్రీనివాస్ తన కూతురును చేర్యాల ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడ కుక్క కాటు టీకా వేయించారు.

పేద అమ్మాయి పెళ్లికి పుస్తె మట్టెల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

అలయన్స్ క్లబ్, సాయి మాత క్లబ్ ఆధ్వర్యంలో కొండ రవీందర్ లక్ష్మీ దంపతుల సహకారంతో పేద కుటుంబానికి చెందిన మానస పెళ్లి నిమిత్తం పుస్తె మట్టెలు, చీర, బియ్యం, కిరాణ సామగ్రి అందజేసినట్లు జిల్లా గవర్నర్ సోమ వనజ తెలిపారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ ఆత్మ రాములు, వైస్ గవర్నర్ రామచంద్రం, జిల్లా కోశాధికారి వెంకటేశం, వెంకట్ లక్ష్మి పాల్గొన్నారు.

గ్రామీణ జాతరలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ముత్తంగిలో ఘనంగా మల్లన్న స్వామి జాతర



నవతెలంగాణ-పటాన్‌చెరు

గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం ముత్తంగిలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహెూత్సవంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేవాలయాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించారన్నారు. వేములవాడ, కొండగట్టు, యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాలను ప్రముఖ పుణ్యక్షేత్రాలుగా తీర్చిదిద్దారన్నారు. ధూపదీప నైవేద్యం కార్యక్రమం ద్వారా గ్రామీణ దేవాలయాలకు నిధులు కేటాయించడంతోపాటు నూతన దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించారని తెలిపారు.పటాన్‌చెరు నియోజకవర్గంలోనూ నూతన ఆలయాల నిర్మాణాలతో పాటు పురాతన దేవాలయాలను సొంత నిధులతో జీర్ణోద్ధారణ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉపేందర్, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, నాయకులు వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పాండు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఫోరమ్ ఫోర్ బెటర్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర అన్నారు. ఫోరమ్ ఫోర్ బెటర్ సంగారెడ్డి ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో సంగారెడ్డి అభివృద్ధికి, పట్టణ సమస్యల పరిష్కారానికి, మెరుగైన అభివృద్ధి పాటుపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపాధ్యక్షుడు సజ్జద్ ఖాన్ ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహా కార్యదర్శి శ్రీకాంత్, పాం డు రంగం, కార్యవర్గ సభ్యులు సాయి, వరాల, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెల అందజేత



నవతెలంగాణ-నంగునూరు

పేదింటి వివాహానికి ఘణపూర్ సర్పంచ్ బత్తుల రజిత తిరుపతి హాజరై పుస్తె మట్టెలు అందజేశారు. నంగునూరు మండల పరిధిలోని ఘణపూర్ గ్రామంలో పేదింటి ఆడబిడ్డ గణపురం శ్రీనివాస్ పెద్ద కుమార్తె భవాని పెళ్లికి పుస్తె మట్టెలు అందించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పై మల్లన్న స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రజల పై మల్లన్న స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఎస్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు నీలం మధు ముది రాజ్ అన్నారు. పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామంలో జరుగుతున్న మల్లికార్జున స్వామి ఉత్సవాల్లో ఆదివారం ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జాతరలు, ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తాయన్నారు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలిసి ఉంటారన్నారు. ఆ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చిల్వరి స్వప్న శ్రీనివాస్, కురుమ సంఘం అధ్యక్షులు పుల్ల కృష్ణ యాదవ్, దానయ్య, దశరథ్, రాజు, మల్లేష్, ప్రవీణ్, బాల్ రాజ్ అంజి, దత్తు, నందు, జాతర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల భూములను గుంజుకోవడం అన్యాయం



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండలానికి చెందిన గడ్డపోతారం గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 27లో రైతాంగానికి సంబంధించిన భూములను అధికార వర్గాలు గుంజుకోవడం అన్యాయమని మానవ హక్కుల వేదిక బృందం, దళిత బహుజన ఫ్రంట్ బృందం నేతలు ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం జిన్నారం మండలం అలీనగర్ లో వారు పర్యటించారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, మానవ హక్కుల వేదిక నాయకులు శ్రేయ, సురేష్, రోహిత్, సంజీవ్, న్యాయవాది శ్రీకాంత్, డీబీఎఫ్ రాష్ట్ర కార్య దర్శి పులి కల్పన, నవిన్ తదితరులు బాధిత రైతాంగంతో అలీ నగర్లో ప్రత్యేక సమావేశమై వివరాలను అడిగి తెల్సుకున్నారు. డిసెంబర్ 27న అలీనగర్‌లో జరిగిన ఘటనపై గ్రామస్తులు, బాధితులతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిన్నారం మండలం గడ్డ పోతారం ఆలీనగర్ గ్రామంలోని సర్వే నంబర్ 27లో గల 60 ఎకరాలను 1970 లో నాటి ప్రభుత్వం దళితులకు పేదలకు భూపంపిణీ చేసిందన్నారు. నాటి నుండి వ్యవసాయం చేసుకుంటూ సాగు చేసుకుంటున్న భూములను దశలవారీగా ప్రభుత్వం బలవంతంగా స్వాధీనం చేసుకుంటూ పరిశ్రమలకు కట్టబెడుతున్నదని మండిపడ్డారు. డిసెంబర్ 27న అలినగర్ భూముల వద్దకు పోలీసుల పహారాలో వచ్చిన అధికార బృందాలను.. తమ భూములను లాక్కోవద్దంటూ రైతాంగం అడ్డుకున్నారన్నారు. తమ భూములను లాక్కోవద్దంటూ బతిమిలాడినా.. అధికారులు కనుకరించలేదన్నారు. ఆ పేద రైతులకు, దళితులకు న్యాయం జరిగే వరకు తాము పోరాటం చేస్తామన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు చైర్మన్ నేతి చిన్న రాజమౌళి. కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. నాలుగు సంవత్సరాలుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ప్రజలు అభివృద్ధికి సహకరిస్తున్నారన్నారు. మునుముందు కూడా మరింత అభివృద్ధికి ప్రజలు సహకరించి గజ్వేల్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.

జేపీ తండాలో సంకల్ప యాత్ర

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలోని జేపీ తండా గ్రామంలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర చేపట్టారు. గ్రామస్థాయిలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అమలు అవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. గ్రామస్థాయిలో ప్రజలందరికీ అర్థమయ్యే విధంగా వీక్షించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిక్షపతి నాయక్, పంచాయతీ కార్యదర్శి కుమార స్వామి, వార్డు సభ్యులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థికసాయం



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని ఊట్ల గ్రామానికి చెందిన వనం లక్ష్మయ్య యాదవ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆయనది పేద కుటుంబం కావడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెల్సుకున్న ఎస్ఎంఆర్ యువసేన నాయకులు, న్యూ ఎంబిజి విశ్వకర్మ సంఘం అధ్యక్షులు రవిచారి ఆదివారం బాధితుడికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. నీలం మధు ముదిరాజ్ ను ఆదర్శంగా తీసుకుని సాయం అందించినట్టు ఎస్ఎంఆర్ యువసేన నేత ఊట్ల సుంకరబోయిన మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఆర్ యువసేన నాయకులు బోగురు సత్యనారాయణ, బిక్షపతి, వీరబోయిన సాయికుమార్, వనం లక్ష్మణ్ యాదవ్, పూజారి శ్రీనివాస్, నాగరాజు, వీరేష్ చారి, శ్రీశైలం యాదవ్, ప్రదీప్ యాదవ్,శ్రీకాంత్ యాదవ్, అక్షయ్, ప్రశాంత్, మల్లేష్, అనిల్, మహేష్ బృందం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో ఆర్థిక విధ్వంసం

నవతెలంగాణ-బెజ్జంకి

గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అందినకాడికి దండుకుని రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించిందని కాంగ్రెస్ మండల నాయకులు మానాల రవి, దోనే వెంకటేశ్వర్ రావు, మెట్ట నాగారాజు ఆదివారం ఆరోపించారు. పరిపాలనాధికారం చేపట్టిన కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రతిపక్ష నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారనిఆరోపించారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించడమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందని వెల్లడించారు.

పుల్కల్ ఎస్సైగా క్రాంతి కుమార్..



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ నూతన ఎస్సైగా క్రాంతి కుమార్ ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. వికారాబాద్ ఎస్ఐగా విధులు నిర్వహించిన ఆయన.. బదిలీపై పుల్కల్ మండ లానికి వచ్చారు. ఇంతకు ముందు పుల్కల్ పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన ఎస్సై చల్ల రాజశేఖర్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

సిద్దిపేట వాసవీక్లబ్‌కు సూపర్ బెస్ట్ అవార్డు



నవతెలంగాణ-సిద్దిపేట

విజయవాడలో జరిగిన విజయభేరి అవార్డ్స్ ప్రదానోత్సవంలో సిద్దిపేట వాసవీక్లబ్‌కు సూపర్ బెస్ట్ వాసవీక్లబ్ అవార్డు వచ్చిందని క్లబ్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి చేతుల మీదుగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో రీజన్ చైర్మన్ పుల్లూరి శివకుమార్, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ పుల్లూరి శశాంక్ పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-రాయపోల్

ప్రజలందరూ డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సవాలతో నిర్వహించుకోవాలని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్ అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించి వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి అతివేగంగా జాగ్రత్తగా వాహనాలు నడుపుతూ, తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించొద్దన్నారు. రాత్రి 12 గంటల తరువాత రోడ్లపై కేకులు కట్ చేస్తూ, డిజేలు పెట్టి డాన్సులు చేస్తూ, బహిరంగంగా మద్యం సేవించరాదన్నారు. ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ వర్గల్

మండలంలోని మీనాజిపేట్ గ్రామానికి చెందిన జంగం నాగరాజు అనారోగ్యంతో శనివారం రాత్రి మరణించాడు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నాగరాజు కుటుంబానికి అంత్యక్రియల కోసం మీనాజిపేట్ గౌడసంఘం ద్వారా రూ.పది వేల నగదు అందజేశారు. నాగరాజు కుటుంబానికి అన్ని విధాలా సహకరిస్తామని గౌడ సంఘం సభ్యులు అన్నారు. కార్యక్రమంలో మీనాజిపేట్ గ్రామ గౌడసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.